

Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 03 | సంచిక : 150 | ఎడిటర్ : జి.రాజేష్ | బుధవారం 26 ఆగష్టు 2026 | పేజీలు : 6 | వెల రూ. 4.00


▸▸స్టైపెండ్ పెంపుపై త్వరలోనే భేటీ

▸▸రిటైర్మెంట్ వయసు పెంపుపైనా పునఃపరిశీలన

▸▸వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్

## జూనియర్ డాక్టర్ల డిమాండ్లపై సానుకూలంగా పరిశీలిస్తాం

అమరావతి, ఐఎన్‌బిటైమ్స్

జూనియర్ డాక్టర్ల (జూడా) డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిమితులను దృష్టిలో ఉంచుకుని ఇతర రాష్ట్రాల్లో జూనియర్ డాక్టర్లకు అందుతున్న స్టైపెండ్, ఇతర ప్రయోజనాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణల్లో వీరికి అందుతున్న స్టైపెండ్ తదితర అంశాలను రాష్ట్రంలో అమలవుతున్న విధానంతో పోల్చి ఇప్పటికే కూలంకషంగా చర్చించామన్నారు. రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంగళవారం జూడా ముఖ్య ప్రతినిధులు మంత్రి సత్య కుమార్, కార్యదర్శి జి వీర పాండియన్ ను కలిశారు. సమ్మెను విరమించి విధుల్లోనికి

మిగతా 2లో



# సుజ్లాన్ రాకతో ఏపీ రెన్యువబుల్ ఎనర్జీ పెరిగింది



- పునరుత్పాదక ఇంధన రంగంలో ముందుంటాం
- ఎపిలో సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం
- హులికెరలో సుజ్లాన్ విండ్ పవర్‌కు శంకుస్థాపప
- పవన్ విద్యుత్‌లో పలువురికి ఉద్యోగావకాశాలు: లోకేశ్ వెల్లడి
- పవన విద్యుత్ రంగంలో సుజ్లాన్‌కు ప్రపంచ ఖ్యాతి
- 175 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యం
- ఏపీ వ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీలో 22 క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం
- అనంతపురం అంటే కియా కార్లు, ఫైటర్ జెట్లు, సుజ్లాన్ రెన్యువబుల్ ఎనర్జీ
- మంత్రి లోకేష్

రాయదుర్గం,ఐఎన్‌బిటైమ్స్

పునరుత్పాదక ఇంధన రంగంలో ఏపీని నంబర్ వన్‌గా నిలబెట్టడమే మన లక్ష్యమని, సుజ్లాన్ పవన విద్యుత్ ప్రాజెక్ట్ ఏపీ నూతన అధ్యాయానికి నాంది అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం హులికెర వద్ద సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన అనంతరం నిర్వహించిన



## తాటి వనం... తీరానికి రక్షణ కవచం

- గ్రేట్ గ్రీన్ వాల్ రెండో అంచెలో తుపాను గాలి
- నిరోధక వ్యవస్థగా తాటి చెట్లు
- తాటి గింజల సేకరణ, నాటే ప్రక్రియ ప్రారంభం
- 5,499 హెక్టార్ల విస్తీర్ణంలో 55 లక్షల తాటి గింజలు నాటడం లక్ష్యం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

మిగతా 2లో

## స్థానిక ఎన్నికల్లో పట్టుదలగా పనిచేయాలి

- నియోజకవర్గాన్ని వదిలి బయటకు వెళ్లరాదు
- ఎన్నికల్లో గెలుపు వైసిపికి అత్యంత ముఖ్యం
- అధికార దుర్వినియోగం జరగకుండా అడ్డుకోవాలి
- పార్టీ ముఖ్యనేతలతో ఎన్నికలపై జగన్ దిశానిర్దేశం



అమరావతి,ఐఎన్‌బిటైమ్స్

స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే ప్రజలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పష్టమైన తీర్పు ఇస్తారని అన్నారు. గతంలో స్థానిక ఎన్నికల సందర్భంగా అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు, ప్రలోభాలు చూశామని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలను పార్టీ

మిగతా 2లో

## పల్లె పల్లెకు ప్రజాపాలన.. పల్లె పల్లెకు పొన్నం' కార్యక్రమం

- గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులకు దిక్కేలేదని విమర్శ



2లో

## ఫీజులే చెల్లించరు.. విదేశీ విద్య ఎలా వస్తుంది

- లక్షలాది విద్యార్థుల మానసిక క్షోభ అర్థం కావడం లేదా
- ఫీజు చెల్లింపుల సిఎం రేవంత్ రెడ్డిపై బండి విమర్శలు



2లో

# అఖండ గోదారిని ఆరాధించేలా పుష్కరాలు

- భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు, పవిత్రతకు పెద్దపీట
- 10 కోట్ల మంది పుణ్య స్నానాలు చేస్తారని అంచనా
- 181 కొత్త ఘాట్ల నిర్మాణంతో సహా 440 ఘాట్ల అభివృద్ధి
- మొత్తం రూ.4,026 కోట్ల వ్యయంతో 4,932 పనులు
- ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా 2లో



అమరావతి, ఐఎన్‌బిటైమ్స్

ప్రకృతి ఆరాధన-ఆధ్యాత్మిక చింతన మమేకం చేస్తూ గోదావరి పుష్కరాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఎక్కడా పవిత్రత దెబ్బతినకుండా, భక్తులకు సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు పుష్కరాలు అత్యంత వైభవంగా జరపాలని చెప్పారు. పుష్కరాలు కేవలం ప్రభుత్వం నిర్వహించడమే కాదని, స్థానిక ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. పుష్కరాల్లో భాగంగా రూ.4,026 కోట్లతో చేపట్టిన 4,932 పనులకు సంబంధించి పురోగతిపై సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సమీక్షించారు.

## విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు

- ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి
- సిఎం రేవంత్‌కు బాధ్యతారాహిత్యం కూడదు
- బిజెపి సభలో ఎంపి ఈటలె రాజేందర్ విమర్శలు
- స్వల్పంగా దెబ్బతిన్న రామచంద్ర రావు ఆరోగ్యం



హైదరాబాద్,ఐఎన్‌బిటైమ్స్

20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా

మిగతా 2లో

## పల్లె పల్లెకు ప్రజాపాలన.. పల్లె పల్లెకు పొన్నం' కార్యక్రమం



సిద్దిపేట,ఆగస్టు 25 బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా అర్హులకు అందలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం సైదాపూర్ మండలంలోని పలు గ్రామాలలో 'పల్లె పల్లెకు ప్రజాపాలన.. పల్లె పల్లెకు పొన్నం' కార్యక్రమంలో భాగంగా సర్వాయిపేట, పెరిక పల్లి, గొల్లగూడెం, ఆకునూరు, వెంకటేశ్వర్ల పల్లి గ్రామాలలో పర్యటించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. ప్రజా పాలనలో రైతు సంక్షేమంతో పాటు, రాష్ట్రంలో అనేక వినూత్న పథకాలను అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు, పేదలకు సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పంటి కార్యక్రమాలను చేపడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతంగా పనిచేస్తుందన్నారు.అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించి, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం జరిగింది. అర్హులైన లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది.

## ఫీజులే చెల్లించరు..విదేశీ విద్య ఎలా వస్తుంది

హైదరాబాద్,ఆగస్టు 25 ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కులేదని.. విదేశీ విద్యను అందిస్తానంటే నమ్మేదెలా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఫీజు బకాయిలు అందక ఉన్న కాలేజీలే మూత పడుతున్నాయని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రప్పిస్తాననడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లక్షలాది మంది విద్యార్థులు పడుతున్న మానసిక క్షోభ సీఎంకు పట్టదా అని నిలదీశారు. 'సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలు.. విద్యార్థులకు చేస్తున్న అవమానాలు కనిపించడం లేదా? ఫీజు బకాయిలు అడిగితే కాలేజీ యాజమాన్యాలను బెదరించడం తప్ప కాంగ్రెస్ సర్కార్ సాధించిందేమిటన్నారు. ఫీజు రీయింబర్స్ బకాయిల వల్ల దళిత, గిరిజన, బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నా పట్టదా? ఇందిరమ్మ రాజ్యమంటే దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు ఉన్నత విద్యకు దూరం చేయడమేనా? వన్ టైం సెటిల్‌మెంట్ కింద బకాయిలన్నీ చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది?' అంటూ బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. మామిలిచ్చి మోసం చేయడంలో బీఆర్ఎస్ సర్కార్‌ను మించిపోతున్నారని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు.

## జూనియర్ డాక్టర్ల డిమాండ్లపై సానుకూలంగా పరిశీలిస్తాం

వెళ్లడం ప్రారంభించినట్లు ప్రతినిధులు

మంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సత్య కుమార్ మాట్లాడారు. జూనియర్ డాక్టర్లు ప్రధానంగా స్టైపెండ్ పెంపుతో పాటు రిటైర్మెంట్ వయసు పెంచకూడదని జూడా ప్రతినిధులు ఇంతకుముందు డిమాండ్ చేశారని మంత్రి తెలిపారు. రిటైర్మెంట్ వయసు పెంపు అంశంపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో వైద్యుల లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో ఆ అంశాన్ని కేవలం పరిశీలన మాత్రమే చేశామని చెప్పారు. జూడాల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని దీనిపై మరోసారి పునఃపరిశీలన చేస్తామని వెల్లడించారు.

## తాటి వనం... తీరానికి రక్షణ కవచం

అమరావతి, సుదీర్ఘ తీర ప్రాంతానికి సహజ రక్షణ కవచం ఏర్పాటు దిశగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న గ్రేట్ గ్రీన్ వాల్ సంకల్పంలో కీలకమైన తాటి వనాల ఏర్పాటు ప్రక్రియ మొదలయ్యింది. తాటి కాయల సీజన్ ప్రారంభం కావడంతో తాటి గింజల సేకరణ, నాటే కార్యక్రమానికి రాష్ట్ర అటవీ శాఖ శ్రీకారం చుట్టింది. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రకృతి విపత్తుల సమయంలో గాలి నిరోధక వ్యవస్థగా తాటి వనాలు తీర ప్రాంత గ్రామాలకు తీవ్ర గాలుల నుంచి రక్షణ కల్పించనున్నాయి. మూడంచెల గ్రేట్ గ్రీన్ వాల్ ఏర్పాటు ప్రక్రియలో తాటి వనాల ఏర్పాటుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.

ఉప్పు నీరు, హోరు గాలులతో ఉండే తీర ప్రాంతాల కఠిన వాతావరణ పరిస్థితులకు తాటి చెట్టు అత్యంత అనుకూలమైన వృక్ష జాతి. ఉప్పు నేలలు, ఇసుక, బుసకతో కూడిన తీర ప్రాంత ఒండ్రు నేలల్లో సైతం పెరిగే సామర్థ్యం తాటి చెట్టుకు ఉంది. ఎత్తుగా పెరిగే జాతి కావడంతో బలమైన సముద్ర గాలులకు సహజ నిరోధక వ్యవస్థగా పని చేస్తుంది. అంతే కాదు బలమైన తాటి వేర్లు నేలను గట్టిగా పట్టి ఉండడం వల్ల తీర ప్రాంతాల్లో కోత నిరోధక వ్యవస్థగా కూడా ఉంటుంది. పక్షులు, కొన్ని రకాల సరిసృపాలకు ఆవాసంగా ఉండే తాటి చెట్లు జీవ వైవిధ్యానికి ప్రతీకగా ఉంటాయి. వాతావరణ మార్పుల ప్రభావాన్ని కూడా తట్టుకోగల శక్తి తాటి చెట్టు సొంతం. అందుకే పవన్ కళ్యాణ్ రూపొందించిన మూడంచెల గ్రేట్ గ్రీన్ వాల్ ప్రణాళికల్లో మొదటి అంచె మడ అడవులకు, రెండో అంచె తాటి వనాలకు ప్రాధాన్యత ఇచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంతం వెంబడి 5,499 హెక్టార్ల పరిధిలో తాటి వనాల ఏర్పాటును లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. అందుకు దాదాపు 55 లక్షల తాటి గింజలు అవసరం అవుతాయని అటవీ శాఖ భావిస్తోంది.

# స్థానిక ఎన్నికల్లో పట్టుదలగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నాయకులు, కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని జగన్ సూచించారు. ఇవి కేవలం గెలుపోటములకు సంబంధించిన ఎన్నికలు కాదని, పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన ఎన్నికలని అన్నారు. అధికార పార్టీ నుంచి ఎలాంటి ఒత్తిళ్లు, దౌర్జన్యాలు ఎదురైనా నాయకుడు తమ వెంట ఉన్నాడనే భరోసా కార్యకర్తలకు కల్పించాలని సూచించారు. పార్టీ ముఖ్య నేతలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు జగన్.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, 175 అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీలు హాజరయ్యారు..ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటన తమకు అనుకూలంగా మారే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. మున్సిపల్ చైర్మన్, ఎంపీపీ, జడ్పీ చైర్మన్, మేయర్ వంటి కీలక పదవులకు బలమైన అభ్యర్థులను ఎంపిక చేయాలని పార్టీ నేతలకు సూచించారు. అవసరమైన చోట కార్యకర్తలకు అండగా నిలిచేందుకు కుటుంబ సభ్యులను కూడా పోటీలోకి దింపడానికి వెనుకాడవద్దని అన్నారు. ఏకగ్రీవాలకు అంగీకరిస్తే కఠిన నిర్ణయాలు ఉంటాయని జగన్ హెచ్చరించారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుండా ఏకగ్రీవాలు జరిగేందుకు అవకాశం ఇవ్వొద్దని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే, తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి కో-ఆర్డినేటర్లు పార్టీ అభ్యర్థులుగా ఉండరని తెలిపారు. ఎన్నికల అనంతరం అభ్యర్థులను ఎక్కడెక్కడ నిలబెట్టారు, వారికి ఎమ్మెల్యే



అభ్యర్థులు ఎంత బలంగా మద్దతిచ్చారనే అంశాలపై నివేదికలు తీసుకుంటానని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య తక్కువగా ఉండటంతో అభ్యర్థి వ్యక్తిగత బలం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపికలో భావోద్వేగాలు, వ్యక్తిగత ఈగోలకు తావివ్వకుండా అందరినీ కలుపుకొని వెళ్లాలని సూచించారు. ఒక్కో ఓటు కూడా కీలకమని, తొమ్మిది ఓట్లతో గెలిచిన సందర్భాలు, తొమ్మిది ఓట్లతో ఓడిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. 'గెలుపే ముఖ్యం.. గెలుపు కోసం ఈగోలను పక్కన పెట్టాలి' అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేసి, సమర్థుడైన కార్యకర్త చుట్టూ ఏకాభిప్రాయం తీసుకురావాలని జగన్ సూచించారు. రాబోయే 60 నుంచి 70 రోజులు నాయకులు తమ నియోజకవర్గాలను దాటి వెళ్లకుండా స్థానిక ఎన్నికలపైనే పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని అన్నారు. ఇంటింటి ప్రచారం ద్వారా వైఎస్సార్‌సీపీ పాలన, కూటమి పాలన మధ్య ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలని సూచించారు.పోలీసు అధికారులు తమ పదవులను దుర్వినియోగం చేయకుండా న్యాయంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జగన్ కోరారు. కార్యకర్తలను వేధించే లేదా అన్యాయం చేసే అధికారుల వివరాలను నమోదు చేయాలని పార్టీ నాయకులకు సూచించారు.

## విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు

అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి - భాజపా లడాయి' పేరుతో భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు. సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు. పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రామచందర్ రావు చేస్తున్న ఈ 48 గంటల దీక్షకు బీజేపీ అండగా ఉందన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించే వరకు.. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. నిరాహార దీక్ష చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అస్వస్థతకు గురయ్యారు. రామచందర్ రావును పరీక్షించిన వైద్యులు.. బీపీ 90/60గా ఉన్నట్లు తెలిపారు.

'ఫీజు బకాయి-భాజపా లడాయి' పేరుతో భాజపా నేతలు రెండో రోజు నిరాహార దీక్ష కొనసాగి స్తున్నారు. రామచందర్ రావు దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకట రమణారెడ్డి, పాయల్ శంకర్, రామారావు పటేల్ పలువురు భాజపా నేతలు మద్దతు తెలిపారు.

# సుజ్లాన్ రాకతో ఏపీ రెన్యువబుల్ ఎనర్జీ పెరిగింది

సభలోమంత్రి మాట్లాడుతూ ఈ రోజు ఆంధ్రప్రదేశ్ నూతన అధ్యాయానికి నాంది. ఈ రోజు సుజ్లాన్, ఏపీ మధ్య రెండు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న బంధాన్ని పునరుద్ధరించుకునే సందర్భం కూడా. సుజ్లాన్ తొలినాళ్లలోనే ఏపీకి వచ్చి, తయారీ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసి, బలమైన విండ్ ఎనర్జీ ఎకో సిస్టమ్ నిర్మించింది. సుజ్లాన్ గురించి మాట్లాడేటప్పుడు దివంగత తులసి తంతి ని మనం స్మరించుకోవాలి. స్వచ్ఛ ఇంధనం ప్రపంచ ప్రాధాన్యతగా మారకముందే ఆయన పునరుత్పాదక ఇంధనంపై నమ్మకం ఉంచారు. ఆయన ఆలోచన చాలా సింపుల్. భారతదేశ ఆర్థిక స్వావలంబనకు ఇంధన స్వావలంబన అత్యంత అవసరం. ఆ దార్శనికతకు అనంతపురంలోనే బలమైన పునాది పడింది.

2019-24 మధ్య రాష్ట్రంలో పవన విద్యుత్ అభివృద్ధి దాదాపుగా నిలిచిపోయింది. కేవలం 6 మెగావాట్ల పవన విద్యుత్ సామర్థ్యం మాత్రమే అదనంగా చేరింది. నేడు అనంతపురంలోని సుజ్లాన్ యూనిట్‌కు ఏడాదికి సుమారు 1,260 మెగావాట్ల తయారీ సామర్థ్యం ఉంది. ప్రత్యక్షంగా సుమారు 1,200 మందికి ఉపాధి కల్పిస్తోంది. వారిలో 70 శాతానికి పైగా స్థానికులే. ఏపీ వ్యాప్తంగా సుజ్లాన్ ఇప్పటికే 2 వేలకు పైగా గ్రీన్ ఉద్యోగాలను సృష్టించింది. పారిశ్రామికీకరణ అంటే ఇలాగే ఉండాలి. ఒక జిల్లాకు పెట్టుబడులు రావాలి. ఆ జిల్లాలో తయారీ రంగం అభివృద్ధి చెందాలి. ఆ జిల్లాలో నైపుణ్యాలు పెరగాలి. యువతకు వారి సొంత జిల్లాలోనే ఉద్యోగాలు లభించాలి.

భారతదేశ పవన విద్యుత్ రంగాన్ని ప్రపంచ పటంలో నిలిపిన సంస్థల్లో సుజ్లాన్ ఒకటి. పట్టుదల, పునరుద్ధరణ సామర్థ్యంతో సుజ్లాన్ సంస్థ అత్యున్నత విజయాలను చూసింది. అత్యంత క్లిష్టమైన పరిస్థితులను కూడా ఎదుర్కొంది. అయినప్పటికీ సుజ్లాన్ ఎప్పుడూ కనుమరుగుకాలేదు. ఎందుకంటే నిబద్ధతతో కూడిన ఈ సంస్కృతిని తులసి తంతి గారు ఏర్పరచగా, ప్రస్తుత నాయకత్వం దానిని ముందుకు తీసుకెళ్లింది.

ఈ రోజు మనం ముందుకు తీసుకెళ్తున్న ప్రాజెక్టులు మొత్తం 1,325 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం. సుమారు రూ.10వేల కోట్ల పెట్టుబడి, 4 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను తీసుకురానున్నాయి. మనం నిర్మించే ప్రతి మెగావాట్ చివరికి మన యువతకు అవకాశంగా మారాలి. ఏపీలో సుజ్లాన్‌కు ఇప్పటికే సుమారు 1,600 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉంది. మరో 2,700




మెగావాట్లు అభివృద్ధి, నిర్మాణ దశలో ఉన్నాయి. అనంతపురం ప్రాంతంలో సుమారు 1,300 మెగావాట్ల కొత్త పవన విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధి దశలో ఉన్నాయి.

**సౌర, పవన విద్యుత్, నిల్వ సాంకేతికతలు కలిసి పనిచేయాలి:**

ఆంధ్రప్రదేశ్‌కు పవన విద్యుత్ భవిష్యత్ ఇంధన మిశ్రమంలో కీలక భాగం. భారతదేశంలో సూర్యరశ్మి సమృద్ధిగా ఉంది. పగటి సమయంలో సౌర విద్యుత్ కీలక పాత్ర పోషిస్తుంది. కానీ ప్రతి సాయంత్రం సూర్యుడు అస్తమిస్తాడు. మన ఆర్థిక వ్యవస్థ మాత్రం ఆగదు. సాయంత్రం 6 గంటలకైనా మన ఇళ్లకు విద్యుత్ అవసరం ఉంటుంది. ప్రాసెస్ చేస్తూనే ఉంటాయి. అందుకే సౌర, పవన విద్యుత్, నిల్వ సాంకేతికతలు కలిసి పనిచేయాలి.

## అఖండ గోదారిని ఆరాధించేలా పుష్కరాలు

పుష్కరాలకు ఇంకా 10 నెలల సమయమే ఉన్నందున త్వరితగతిన అన్ని పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అయితే ఈ పనులకు సంబంధించి ఇప్పటికే రూ.899 కోట్ల ఆర్థిక శాఖ కేటాయింపులు జరిగాయని అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపారు. వీటిలో పట్టణాభివృద్ధి, ఆర్ అండ్ బీ, జల వనరులు, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి అత్యధిక పనులు ఉన్నాయి. ఇందులో తూర్పు గోదావరి జిల్లాలో 1,869, పశ్చిమ గోదావరి జిల్లాలో 625, కోనసీమ జిల్లాలో 1,501, ఏలూరు జిల్లాలో 426, కాకినాడ జిల్లాలో 321, పోలవరం జిల్లాలో 190 పనులు చేపడుతున్నారు. అయితే ఈ పనుల పూర్తికి అవసరమైన నిధుల సమీకరణపై అధికారులు దృష్టి పెట్టాలని, కేంద్ర సాయం కూడా తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు.

**2027 పుష్కరాలకు భారీగా భక్తులు:**

2015 మహా పుష్కరాల్లో ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 4.86 కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు చేయగా 2027లో 8 నుంచి 10 కోట్ల మంది గోదావరి పుష్కరాలకు తరలి వస్తారని అంచనా వేస్తున్నట్లు అధికారులు వివరించారు. రోజుకు సుమారు కోటి మంది పుణ్య స్నానాలు చేసే అవకాశం ఉందన్నారు. రద్దీని తట్టుకునేలా మొత్తం 440 ఘాట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. వీటిలో ప్రస్తుతం ఉన్న 259 ఘాట్లను అభివృద్ధి చేయడంతో పాటు అదనంగా 181 కొత్త ఘాట్లను నిర్మిస్తున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 82 ఘాట్లు, పశ్చిమగోదావరి జిల్లాలో 40 ఘాట్లు, కోనసీమ జిల్లాలో 175 ఘాట్లు, ఏలూరు జిల్లాలో 44 ఘాట్లు, కాకినాడ జిల్లాలో 88 ఘాట్లు, పోలవరం జిల్లాలో 11 ఘాట్లు అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు.

**టెంపుల్ టూరిజంపై ప్రత్యేక దృష్టి:**

గోదావరి పరివాహక ప్రాంతంలో ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయని పిఠాపురంలో శక్తి పీఠం సహా పంచారామాల్లో 4 క్షేత్రాలు, ఇంకా ద్వారకా తిరుమల, అన్నవరం, వాడపల్లి, అంతర్వేది వంటి ప్రధాన ఆలయాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు సూచించారు.

## ఐపిఎస్ అధికారిపై క్రమశిక్షణ చర్యలు

అమరావతి,ఆగస్ట్25: సస్పెన్షన్‌లో ఉన్న ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్‌పై క్రమశిక్షణ చర్యలకు ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గతంలో ఆయన అగ్నిమాపకశాఖ, సీఐడీ విభాగాల్లో విధులు నిర్వర్తించారు. సర్వీసు నిబంధనలు, క్రమశిక్షణ ఉల్లంఘనలపై ప్రభుత్వం రాతపూర్వక వివరణ కోరగా సంజయ్ ఇవ్వలేదు. దీంతో ఆయనపై సాధారణ విచారణ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. విచారణాధికారిగా హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్‌ను సీఎస్ సాయిప్రసాద్ నియమించారు. నిర్ణీత గడువులోపు విచారణ నిర్వహించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. గతేడాది జనవరిలో సంజయ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. తన పరిధిలో లేకపోయినా రూ.1.20కోట్ల వరకు చెల్లింపులు చేసినట్లు ఆయనపై అభియోగాలు ఉన్నాయి. ఈ క్రమంలో 8 అంశాలను ప్రస్తావిస్తూ వివరణ ఇవ్వాలని ప్రభుత్వం సంజయ్‌ను ఆదేశించింది.

# సెప్టెంబర్ 15లోపు ఇ-క్రాప్, ఏపీఎఫ్ఆర్ నమోదు తప్పనిసరి



ఐ ఎన్ బి టైమ్స్ రాజుపాలెం మండల ప్రతినిధి ఆగస్టు 25:పంట సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా తమ పంట వివరాలను ఇ-క్రాప్‌లో నమోదు చేయించుకోవడంతో పాటు ఏపీఎఫ్ఆర్ రైతు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు సూచించారు.వ ంగళవారం రాజుపాలెం మండలంలోని పెదనెమలిపురి గ్రామంలో ఆయన క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంటల సాగు పరిస్థితులు, పంట నమోదు ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ 2026 సెప్టెంబర్ 15వ తేదీని పంటల నమోదు ప్రక్రియకు తుది గడువుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ గడువును ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించే అవకాశం లేదని స్పష్టం చేశారు. రైతు నమోదు ప్రక్రియ పూర్తికాకపోతే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. పంటల బీమా, సున్నా వడ్డీ రుణాలు, పెట్టుబడి రాయితీ, కనీస మద్దతు ధర వంటి ప్రభుత్వ ప్రయోజనాలు పొందేందుకు పంట నమోదు, రైతు నమోదు కీలకమని తెలిపారు.

సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

రైతు భరోసా కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, క్షేత్రస్థాయి వ్యవసాయ సిబ్బంది ఇ-క్రాప్, ఏపీఎఫ్ఆర్ నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశించారు. సెప్టెంబర్ 15వ తేదీ లోపు పరిధిలోని వంద శాతం భూముల వివరాలను నమోదు చేయాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు, వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి నమోదు ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. వెంకట నరసయ్య, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కాజీపేట బస్టాండుకు భూమి మార్పిడి వేగవంతం చేయాలని వినతి



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ ఆగష్టు 25:
కాజీపేట నూతన బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన భూమి మార్పిడి ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. రైల్వే భూమికి బదులుగా ప్రభుత్వ భూమి కేటాయించే అంశాన్ని పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగతిన చర్యలు చేపట్టాలని కోరారు. బస్టాండు నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయం కలుగుతుందని తెలిపారు.

## జిల్లా స్థాయి కిసాన్ మేళా--2026

**ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**



ఐ ఎన్ బి టైమ్స్ మైలవరం ఆగస్టు 25:
రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళా--2026 మంగళవారం మైలవరంలో ఘనంగా జరిగింది.మైలవరంలోని యస్.యస్. కన్వెన్షన్ వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొని రైతులతో మాట్లాడారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకుని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.రైతులకు ఉపయోగకరంగా విజ్ఞాన ప్రదర్శనకిసాన్ మేళాలో వ్యవసాయ శాఖతో పాటు ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, తిరుపతి, వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

వివిధ పంటల శాస్త్రీయ సాగు విధానాలు, ఆధునిక వ్యవసాయ పరికరాలు, నూతన సాంకేతిక పద్ధతులు, విత్తనాల ఎంపిక, పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ అనుబంధ రంగాలు, రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను ప్రదర్శన ద్వారా రైతులకు వివరించారు.

వ్యవసాయంతో పాటు పాడి, పశుపోషణ, ఉద్యానవన రంగాల్లో ఆధునిక పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందే అవకాశాలను కూడా అధికారులు వివరించారు.

సేంద్రియ సాగుపై ప్రత్యేక అవగాహన

కిసాన్ మేళాలో సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యత కల్పించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించి, నేల ఆరోగ్యాన్ని కాపాడే సేంద్రియ పద్ధతులను రైతులు ప్రోత్సహించాలని సూచించారు. సేంద్రియ పద్ధతుల్లో పంటలు సాగుచేసి మంచి ఫలితాలు సాధించిన రైతులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.

ఎల్నినో ప్రభావంపై రైతులకు అవగాహన

వాతావరణ మార్పుల నేపథ్యంలో పంటలపై ఎల్నినో ప్రభావం ఎలా ఉంటుందనే అంశంపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, సాగు సమయాల్లో మార్పులు, నీటి వినియోగంలో పొదుపు, పంటల సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా వాతావరణ ప్రతికూల ప్రభావాలను తగ్గించుకోవచ్చని నిపుణులు వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, అనుబంధ శాఖల ప్రతినిధులతో రైతులు ముఖాముఖిగా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో వినియోగించుకోవడంతో పాటు శాస్త్రీయ, సేంద్రియ సాగు పద్ధతులను పాటించి వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

రైతులకు అవసరమైన విజ్ఞానం, సాంకేతికతను ఒకే వేదికపై అందించిన కిసాన్ మేళా 2026 రైతులకు ఎంతగానో ఉపయోగపడింది. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, వివిధ అనుబంధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ డ్యామ్ నుంచి నీటి విడుదల



ఐ ఎన్ బి టైమ్స్ విజయపురి సౌత్ ప్రతినిధి ఆగస్టు 25:
నాగార్జున సాగర్ డ్యామ్ నుంచి తాగునీటి అవసరాల నిమిత్తం ఆగస్టు 26వ తేదీ ఉదయం 10 గంటలకు నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు.
నీటి విడుదల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీసు, రెవెన్యూ, నీటిపారుదల శాఖల సిబ్బందితో ప్రత్యేక గస్తీ బృందాలను ఏర్పాటు చేశారు.నీటి విడుదల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా పశువులను నీటి ప్రవాహ ప్రాంతాలకు తీసుకెళ్లడం, పిల్లలను ఈతకు పంపించడం, వ్యవసాయ పనుల కోసం నీటిలో మోటార్లను వినియోగించడం పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు.నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు నది పరివాహక ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ విషయాలను ప్రతి గ్రామంలో దండోరా ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు. ప్రజలంతా అధికారుల సూచనలు పాటించి సహకరించాలని అధికారులు కోరారు.

## ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పై అవగాహన

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఆగస్టు 25 :రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా నందిగామ ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. చందర్లపాడు రోడ్డులోని ఆటో స్టాండ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలు, సురక్షిత ప్రయాణంపై డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.ర్యాష్ అండ్ నెగ్లిజెంట్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, ఆటో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని పోలీసులు సూచించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు.వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను చెల్లుబాటులో ఉంచుకోవాలని, నిర్ణీత వేగ పరిమితులను పాటించాలని సూచించారు. లేన్ డిసిప్లిన్ పాటిస్తూ ఇతర వాహనదారులకు ఇబ్బంది కలగకుండా వాహనాలను నడపాలని, ముఖ్యంగా ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.
పోలీసుల సూచనలపై ఆటో డ్రైవర్లు సానుకూలంగా స్పందించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. నిబంధనలపై అవగాహన కల్పించడంతో పాటు వాటి అమలుపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని నందిగామ ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అక్కయ్య బుట్టి పిలుపు**



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి, ఆగస్టు 25:18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అక్కయ్య బుట్టి పిలుపునిచ్చారు. "మీ ఓటు -- మీ హక్కు" అని పేర్కొంటూ, ఓటు హక్కు పొందడం ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని తెలిపారు.కొత్త ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో అర్హత కలిగిన యువత, ప్రజలు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని అక్కయ్య బుట్టి సూచించారు. 2008 అక్టోబర్ 1వ తేదీ లేదా అంతకుముందు జన్మించిన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులు అని తెలిపారు.
ఓటరు నమోదుకు అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, పదో తరగతి సర్టిఫికెట్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, కుటుంబ సభ్యుల్లో ఒకరి ఓటరు గుర్తింపు కార్డు వంటి పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.అర్హత కలిగిన వారు సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయం లేదా మీ-సేవ కేంద్రం ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, అలాగే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న ఎన్ వి ఎస్ పి సేవల ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.2026 ఆగస్టు 31వ తేదీని ఆఖరి తేదీగా నిర్ణయించినందున, అర్హులైన ప్రతి ఒక్కరూ చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని అక్కయ్య బుట్టి కోరారు. ముఖ్యంగా తొలిసారిగా ఓటు హక్కు పొందనున్న యువత ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత కీలకమైన హక్కు అని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగబద్ధ పాలనకు, ప్రజాస్వామ్య పరిరక్షణకు తోడ్పడాలని అక్కయ్య బుట్టి పిలుపునిచ్చారు.

## నకిలీ డీఎస్పీగా ప్రజలకు టోపీ

హైదరాబాద్,ఆగస్ట్24: నగరంలో నకిలీ డీఎస్పీగా అవతారమెత్తి అమాయకులను మోసం చేస్తున్న కేవీపీ రాజు అలియాస్ డీఎస్పీ రాజును హైదరాబాద్ సీసీఎస్ ఈఓడబ్ల్యూ బృందం అరెస్ట్ చేసింది. తిరుపతి డీఎస్పీ పేరును ఉపయోగించుకుంటూ తనకు ఉన్నతస్థాయి పరిచయాలు ఉన్నాయని నమ్మిస్తూ పలువురి నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. బోగస్ కంపెనీల్లో పెట్టుబడులు పెడితే భారీ లాభాలు వస్తాయని ఆశ చూపించి బాధితులను తన వలలోకి లాగినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ క్రమంలో ఓ బాధితుడి నుంచి ఏకంగా రూ.1.20 కోట్లు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. తెలంగాణతో పాటు ఏపీలోనూ పలువురిని ఇదే తరహాలో మోసం చేసినట్లు నిందితుడి పై ఆరోపణలు ఉన్నాయి. నకిలీ హోదాలు, అధికారుల పేర్లు ఉపయోగించుకుని బాధితుల్లో నమ్మకం కలిగించి డబ్బులు దండుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. 2021 నుంచి పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్న కేవీపీ రాజును ఎట్టకేలకు సీసీఎస్ ఈఓడబ్ల్యూ అధికారులు అరెస్ట్ చేశారు. కేవీపీ రాజు అలియాస్ డీఎస్పీ రాజుపై ఇప్పటికే మూడు క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. నకిలీ డీఎస్పీగా తనను తాను పరిచయం చేసుకుంటూ భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసిన వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అతడి మోసాల వెనుక మరికొందరి ప్రమేయం ఉందా అనే కోణంలోనూ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

# కాంటాక్ట్ ఉద్యోగస్తులే అడ్డదారులు..

- అసలైన సిఎంసి కమిషనర్ సృజన మేడం బేష్..
- శేరిలింగంపల్లి. చందానగర్ జిహెచ్ఎంసిలలో - పనిచేసే ఉద్యోగులలో గుబుళ్లు...
- నియోజకవర్గ ప్రజల ఉసురు తగిలింది...



ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 25 శేరిలింగంపల్లి ప్రతినిధి: శేరిలింగంపల్లి. చందానగర్ జిహెచ్ఎంసి కార్యాలయాల్లో పనిచేసే కాంట్రాక్టు బేసిక్ ఉద్యోగులే అవినీతికి పాల్పడినట్లు నిలువెత్తు నియోజకవర్గ ప్రజలు. మీడియా. ప్రతిపక్ష పార్టీల నేతలు దుమ్మెత్తి పోశాయి. ఇది గమనించిన మాదాపూర్ సిఎంసి కమిషనర్ సృజన స్పందించి కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగులను తొలగించినందుకు నియోజకవర్గ ప్రజలే కాకుండా తెలంగాణ ప్రజలు హర్షించదగ్గ విషయం అని భావిస్తున్నారు. గత 15 సంవత్సరాల నుండి శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయ సిబ్బంది పనితీరు బాగు లేదని ప్రజలు ఆరోపిస్తున్నట్లు తెలిసిన విషయం విధితమే. చందానగర్ జిహెచ్ఎంసి పై అధికారుల నుండి చిన్న స్థాయి ఉద్యోగులే ఇలాంటి అవినీతి పనులకు మాయని మచ్చలా తయారయ్యారని పబ్లిక్ టాక్. ఇలాంటి వాళ్లను మధ్య వార్తలుగా పని చేసే వ్యక్తులను అధికారులు వాడుకొని దందాలకు మొదలుపెట్టడంతో మాదాపూర్ కమిషనర్ సృజన నిఘా కారణంగా అవినీతిపరులను తొలగించినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేని పరిమితులు. పుట్టిన. మరణ ధ్రువీకరణ పత్రాలకు లక్షల్లో డబ్బులు తీసుకుని సర్టిఫికెట్లు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఇదేమిటని సర్వేర్ డౌన్ ఉందని కార్యాలయాల చుట్టూ తిప్పించుకొని రెండు నెలలకు ఇవ్వడం వారికి అలవాటు పడింది. ఇలాంటి వాటిపై కమిషనర్ సృజన దృష్టి సారించాలని నిరుపేదలు కోరుతున్నారు. ఇలాంటి అధికారిణిని ఎప్పుడు చూడలేదని తమలో తాము భావించుకుంటున్నారు. పవర్ ఫుల్ డేసింగ్ ఆఫీసర్గా బాధ్యతలు చేపట్టినప్పుడే టౌన్ ప్లానింగ్. చైన్ మెన్లు గుండెల్లో గుసగుసలు మొదలెట్టాయి. ఒకే దెబ్బకు ఆరు పిట్టలు అన్నట్టుగానే కథ ప్రారంభమైంది. మాదాపూర్. గచ్చిబౌలి కొండాపూర్. మియాపూర్ ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలపై సృజన కమిషనర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు


# పచ్చని క్యాంపస్.. పరిశుభ్రమైన క్యాంపస్.. నెట్‌జీరో దిశగా అడుగులు

**నెట్‌జీరో లక్ష్యంలో భాగంగా ఏపీఆర్‌జేసీలో పరిశుభ్రతా కార్యక్రమాలు**



ఐ ఎన్ బి టైమ్స్ విజయపురి సౌత్ ప్రతినిధి, ఆగస్టు 25: విజయపురిసౌత్‌లోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. ఎం. హేమాంబర రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ సమన్వయంతో పరిశుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించారు."పరిశుభ్రమైన క్యాంపస్ -- పచ్చని క్యాంపస్ -- నెట్‌జీరో వైపు అడుగులు" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొని కళాశాల ప్రాంగణంలోని వివిధ ప్రాంతాల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. సేకరించిన వ్యర్థాలను వేర్వేరు డస్ట్‌బిన్‌లలో వేయడంతో పాటు వ్యర్థాల విభజన, సరైన నిర్వహణపై అవగాహన కల్పించారు. నెట్‌జీరో లక్ష్య సాధనలో భాగంగా పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలను ప్రతి నెలా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ హేమాంబర రెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థి పరిశుభ్రతను తన బాధ్యతగా భావించి కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన క్యాంపస్ సాధనలో పారిశుద్ధ్య సిబ్బంది సేవలు కీలకమని పేర్కొంటూ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీపీఎం జాతీయ నేత మధు సతీమణి సుమతి మృతి పట్ల నారాయణ సంతాపం..



ఐ ఎన్ బి టైమ్స్ ఆగష్టు 25 శేరిలింగంపల్లి ప్రతినిధి: సీపీఎం జాతీయ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు మధు సతీమణి సుమతి మృతి పట్ల సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక సంతాప సందేశం విడుదల చేశారు. సుమతి మృతి వామపక్ష ఉద్యమానికి, మధు కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. వామపక్ష ఉద్యమంలో మధు చేస్తున్న కృషికి సుమతి అందించిన సహకారం, ప్రోత్సాహం ఎంతో విలువైనవని నారాయణ అన్నారు. హైదరాబాద్ లోని చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ (సి ఆర్)లో సుమతి కొద్ది కాలం పాటు ఉన్నారని గుర్తు చేసుకున్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న సుమతి మరణవార్త తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. మధు కుటుంబ సభ్యులకు, పార్టీ నేతలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ విషాదాన్ని తట్టుకుని మనోధైర్యముతో మధు ప్రజా ఉద్యమాల్లో ముందుకెళ్ళాలని అభిలసించారు.

# మిలాద్-ఉన్-నబీ వేడుకలకు ఆహ్వాన పత్రిక..




ఐఎన్ బి టైమ్స్ ఆగష్టు 25 శేరిలింగంపల్లి ప్రతినిధి:ఆల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ "కే.టి.ఆర్.కాలనీ" లో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మిలాద్-ఉన్-నబీవేడుకలు రేపు 26వ తేదీన ఉదయం10 గంటలకు ఘనంగా నిర్వహిస్తున్నారుఈ కార్యక్రమానికి "ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి ముఖ్యఅతిథిగా ఆహ్వానించటం జరిగిందని పట్వారి శశిధర్ రెడ్డి తెలిపారు.

కార్యక్రమంలో ఘోసే, శ్రీను, రాజు.ఇర్ఫాన్ టీం పట్వారీ పాల్గొన్నారు

# గ్రామపంచాయితీ కార్మికులకు వేతనాలుపెంచాలని,పిఎఫ్,ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలి సిఐటియు



ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల ఆగస్టు 25: గండేపల్లి పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్మికులు సిఐటియు నాయకులుఈ సందర్భంగా సిఐటియు కంచికచర్ల మండల నాయకులు గోపినాయక్ మాట్లాడుతూగండేపల్లి గ్రామపంచాయతీలో పారిశుధ్యం నిర్వహణతో పాటు పలు విభాగాలలో కార్మికులు ఎంతో బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారు. అనేక సంవత్సరాలుగా ఇదే వృత్తిని నమ్ముకొని పనిచేస్తున్నప్పటికీ వారికి తగిన వేతనాలు,చట్టబద్ధ సౌకర్యాలు అమలుకావటం లేదు. మన పంచాయితీలో అతి తక్కువగా కేవలం రూ. 6,000/- లు మాత్రమే ఇస్తున్నారు. ఈ కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు,విద్యా,వైద్యం, రవాణా తదితర ఖర్చులన్నీ విపరీతంగా పెరిగిపోయాయి. ఇప్పుడు ఇస్తున్న ఈ వేతనాలతో జీవనం గడపటం కష్టతరంగా మారింది. అధిక వడ్డీలకు అప్పులు చేసి కుటుంబాలను గడపాల్సి వస్తున్నది. జిల్లాలో ఉన్న అనేక గ్రామ పంచాయితీల్లో రూ. 12,000/-ల నుండి రూ. 18,000/-ల వరకు వేతనాలు ఇస్తున్నారు.

కావున పెరిగిన ధరలను పరిగణనలోకి తీసుకొని మన పంచాయితీలోని కార్మికులకు వేతనాలు వేతనాలు పెంచాలని, చట్టసౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాము. ఈ క్రింది డిమాండ్స్ అమలుకు సానుకూలంగా స్పందించాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలి. పియఫ్,ఇఎస్ఐ సౌకర్యాలు అమలు చేయాలి. కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి. యూనిఫారమ్, సబ్బులు,చెప్పులు, కొబ్బరి నూనె ఇవ్వాలి. హైకోర్టు తీర్పు ప్రకారం టెండర్ విధానం రద్దు చేయాలి. ఈ కార్యక్రమంలో గండేపల్లి గ్రామ పంచాయతీ పంచాయతీ కార్మికులు కోట ఆంజనేయులు, తిరుమలరావు,కటారపు నాగేశ్వరావు,శ్రీనునాయకులుతదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి జంక్షన్ వద్ద రెండు బైకులు ఢీ

## --- ముగ్గురికి తీవ్ర గాయాలు



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి ఆగస్టు 25:పల్నాడు జిల్లా మాచర్ల రూరల్ మండల పరిధిలోని కొత్తపల్లి జంక్షన్ వద్ద మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురెదురుగా వచ్చిన రెండు బైకులు బలంగా ఢీకొనడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో బైక్‌లపై ప్రయాణిస్తున్న వెంకటేశ్వర్లు, శేఖర్, ఆనంద్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

# తారా నగర్ లో ఘనంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ..

**అమ్మవారిని దర్శించుకున్న బేరి రామచందర్ యాదవ్**



ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 25 శేరిలింగంపల్లి ప్రతినిధి: శేరిలింగంపల్లి తారా నగర్ కూరగాయల మార్కెట్ సమీపంలో వెలసిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి బోనాల పండుగ మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. చెరుకు వ్యాపారం ప్రొప్రైటర్ తెలుగు సుభాష్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని, సకాలంలో వర్షాలు పడి పాడి పంటలు బాగుండాలని, వ్యాపార

, విద్యా, ఉద్యోగ రంగాల్లో అందరికీ మంచి జరగాలని, ప్రజలందరూ ఐక్యమత్యంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ డి. వీరేశం గౌడ్, బీసీ నాయకులు కటికె రామచందర్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కె. నరసింహ యాదవ్, మహిపాల్ రెడ్డి, గోపాల్ ముదిరాజ్, పాండు ముదిరాజ్, రజక సంఘం శ్రీనివాస్, భీమిని శ్రీనివాస్, కటికె సంతు, ప్రజాప్రతినిధులు, సుభాష్ ముదిరాజ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వికలాంగుల సాధికారత అవగాహన పట్వారీ శశిధర్..



ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 25. శేరిలింగంపల్లి ప్రతినిధి:ఆల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ లో వికలాంగుల కోసం సామాజిక న్యాయం కోసం సమగ్ర సమాజాల నిర్మాణం -- వికలాంగుల సాధికారత (2026--2030)"కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వికలాంగుల సంక్షేమం, వారి హక్కులు, ఆత్మవిశ్వాసం సమాజంలో సమాన అవకాశాల కల్పనపై అవగాహన కల్పించారు. ఈ సేవా కార్యక్రమంలో "ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని మొదలు పెట్టారు.

ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ వికలాంగుల సాధికారత కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషంగా ఉందిని,వికలాంగులు సమాజంలో ఎవరికీ తక్కువ కాదు. వారికి సమాన అవకాశాలు, గౌరవం,విద్య, ఉపాధి అవసరమైన సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యత,వికలాంగులకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. వికలాంగులకు అండగా నిలిచి, వారిని సమాజంలో సమాన భాగస్వాములుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేయటానికి తన వంతు సహాయం కుడా చేస్తానని అన్నారు. ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవ సంస్థ సభ్యులు,నాయకులు నాగ భూషణ్,శ్రీనివాస్,మహేష్,రఫీక్,సుధాకర్, రవీందర్, అరుణ్,బాబ్జి, ప్రవీణ్,వాలంటీర్స్,వికలాంగుల,కాలనీవాసులు, మహిళలు, యువకులు టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు..

# ఎందెందు వెతికినా అందందే కలదు కల్తీ..

### కనుమరుగైన సివిల్ సప్లై అధికారుల పత్తా..

ఐ.ఎన్. బి టైమ్స్ ఆగస్టు 25 శేరిలింగంపల్లి ప్రతినిధి:కల్తీ వంట నూనెతో క్యాన్సర్? ముప్పు! – ఫస్సై సూచనలతో స్వచ్ఛతను క్షణాల్లో కనిపెట్టండిలా! దీర్ఘకాలంలో ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందంటున్న నిపుణులు – కొబ్బరి నూనె కల్తీని కనిపెట్టేందుకూ సూచనలు.
తాగే నీరు, పీల్చే గాలి, తినే పండ్లూ, కూరగాయలు కావేవీ కల్తీకి అనర్హం అన్నట్లు తయారైంది ప్రస్తుత పరిస్థితి. దేశంలోని చాలా ఆహార, నిత్యావసర పదార్థాలు కల్తీ అవుతున్నాయి. అక్రమార్కుల కక్కుర్తి కారణంగా పాలు,నీళ్లు, నూనె కూడా విషంగా మారి ప్రజలను రోగాలబారిన పడేస్తున్నాయి. ముఖ్యంగా వివిధ రకాల నూనెలను అక్రమార్కులు కల్తీ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక వైపు ధరలు మండిపోతుంటే.. మరో వైపు కల్తీ నూనెలు మార్కెట్లోకి ఇబ్బడి ముబ్బడిగా మార్కెట్?లోకి వచ్చి చేరుతున్నాయి. దీంతో.. మనం ఉపయోగించే వంట నూనెలు స్వచ్ఛమేనా? అనే అనుమానం రాక మానదు. అందుకే వాటిలోని కల్తీని గుర్తించేందుకు ఫుడ్? సేఫ్టీ అండ్? స్టాండర్డ్స్? అథారిటీ ఆఫ్? ఇండియా పలు సూచనలు చేసింది. అవేంటో ఇప్పుడు చూద్దాం..
నూనెలు కల్తీ అవుతున్నాయి ఇలా:





వంటనూనెల్లో ప్రధానంగా 'ట్రై ఆర్థో క్రెసిల్ ఫాస్పేట్ అనే రసాయనాన్ని ఉపయోగించి కల్తీ చేస్తున్నారు.ఇది ప్రధానంగా ఫాస్పరస్‌ను కలిగిన పెస్టిసైడ్. ఇది కలిసిన నూనె వాడటం వల్ల నాడీవ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపి పక్షవాతం సహా ఇతర రోగాలకు దారితీస్తుందని నిపుణులు అంటున్నారు. అయితే మనం వాడే వంటనూనెలో ఏది స్వచ్ఛమైనది, ఏది కల్తీదో కేవలం ఓ చిన్న టెస్ట్? ద్వారా తెలుసుకోవచ్చు.
అదేంటంటే.ముందుగా రెండు మి.లీ. నూనెను ఓ చిన్న పాత్రల్లోకి తీసుకోవాలి.అందులో కరిగినది కాకుండా గట్టిగా పసుపు రంగులో ఉన్న బటర్? వేయాలి.కొద్దిసేపటి తర్వాత పాత్రలోని నూనె రంగు మారకుండా ఉంటే అది స్వచ్ఛమైన నూనె అని గుర్తించాలి. అందులో ట్రై–ఆర్థో–క్రెసిల్–ఫాస్పేట్ లేదని అర్థం.అదే నూనె ఎరుపు రంగు మారితే అది కల్తీ అయినట్లని.. దానిని ఉపయోగించకపోవడమే మంచిదంటున్నారు.
కొబ్బరి నూనె కల్తీని కూడా కనిపెట్టండిలా:కొబ్బరి నూనెను చాలా మంది వంటలు చేయడానికి కూడా ఉపయోగిస్తారు. అంతేకాకుండా చర్మ, జుట్టు సంరక్షణకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే దీనిని కూడా ఇతర నూనెలు కలిపి కల్తీ చేస్తున్నారు కేటుగాళ్లు.

# అమెరికా చదువులపై విద్యార్థుల్లో అనాసక్తి

- ఉద్యోగార్థుల్లోనూ పెరుగుతున్న నిరాశ
- ట్రంప్ ఆంక్షలతో విసుగెత్తుతున్న భారతీయులు
- చదువుల కోసం వెళ్లేవారి సంఖ్య గణనీయంగా తగ్గుదల



వాషింగ్టన్,ఆగస్టు 25 ట్రంప్ తీరుతో అమెరికాలో ఉంటున్న భారతీయులకు, అమెరికా వెళ్లాలనుకుంటున్న విద్యార్థులకు సైతం విసుగు వస్తోంది. పదేపదే ఏదో ఒక ఆంక్ష కారణంగా అక్కడి విశ్వవిద్యాలయాలు కూడా ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. భారతీయ విద్యార్థుల రాక తగ్గిందని అక్కడి సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. మాస్ డిపోర్టేషన్, అరెస్టులు, ఆంక్షలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. దీంతో ఆ దేశానికి వెళ్లాలనుకునే భారత విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. 'కామన్ యాప్' నివేదికల ప్రకారం.. 2024–25 విద్యా సంవత్సరంలో వివిధ అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో 3.63 లక్షల మందికి పైగా భారతీయ విద్యార్థులు చేరారు. ఇక 2025–26లో అమెరికా కళాశాలల్లో కోర్సులలో ప్రవేశం కోరే భారత విద్యార్థుల సంఖ్య 15శాతం పడిపోయింది. మరోవైపు 2026 సెమిస్టర్‌లో అమెరికా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అంతర్జాతీయ విద్యార్థుల నమోదులో కూడా 1.1 లక్షల తగ్గుదల కనిపించింది. 2025–26లో ఈ సంఖ్య 11.69 లక్షలుగా అంచనా వేయగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 10.57 లక్షలకు చేరింది. కఠినమైన వీసా నిబంధనలు, చదువు పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాలపై అనిశ్చితి, సోషల్ మీడియా వెట్టింగ్ వంటి అంశాలే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. అయితే తాజా ఆంక్షల వార్తల కారణంగా అమెరికాలో ఉద్యోగం చేయాలన్న వారి సంఖ్య క్రమంగా తగ్గుతోంది. అలాగే అక్కడ చదువుకోవాలన్న ఆశను కూడా వదులుకుంటున్నారు. ఓపిటి నిబంధలను కఠినతరం చేయడం, వీసా ఫీజులు పెంచి నిబంధనలు మరింత క్లిష్టంగా మార్చడంతో భారతీయ విద్యార్థులు అమెరికావైపు చూసేందుకు ఇష్టపడడం లేదని సర్వేలు చెబుతున్నాయి. అమెరికా ఫస్ట్ నినాదంతో ట్రంప్ ఊగిపోతున్నాడు. అమెరికన్లకే శిక్షణ ఇవ్వాలని అక్కడి టెక్కీ సంస్థలపై ఒత్తిడి పెంచుతున్నారు. హెచ్–1బి వీసాల పై ట్రంప్ ప్రభుత్వం విధించిన కొత్త రుసుమును అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సమర్థించారు. కంపెనీలు విదేశీ ఉద్యోగులను తీసుకోకుండా.. అమెరికన్లను నియమించుకోవాలని సూచించారు. వారికి మెరుగైన శిక్షణ ఇవ్వాలన్నారు.

# నగరంలో నకిలీ వైద్యుల దందా

### 11మందిని అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్

హైదరాబాద్,ఆగస్టు 25 హైదరాబాద్ నగరంలో నకిలీ వైద్యుల ముఠాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్ల పరిధిలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ఏకంగా 11 మంది నకిలీ డాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లోని ప్రముఖ విశ్వవిద్యాలయాల పేరుతో సృష్టించిన నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లను అడ్డుపెట్టుకుని, వీరు నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో ఏకంగా
క్లినిక్‌లు తెరిచి ప్రాక్టీస్ చేస్తున్నారు. ఎటువంటి అర్హత లేకపోయినా రోగులకు అల్లోపతి వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. వీరు నగరంలో ఎక్కడెక్కడ క్లినిక్‌లు నిర్వహిస్తున్నారు? ఏయేవిశ్వవిద్యాలయాల నుంచి నకిలీ సర్టిఫికెట్లు పొందుపరిచారు? రోగులకు ఎలాంటి వైద్యం, మందులు అందిస్తున్నారు? అనే కీలక అంశాలపై పోలీసులు ప్రస్తుతం లోతుగా విచారణ జరుపుతున్నారు. అర్హత లేని నకిలీ వైద్యుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.
నకిలీ ధ్రువపత్రాలతో వీరంతా వైద్యులుగా చలామణి అవుతున్నారు. ఇలా 11 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్లలో ప్రత్యేక ఆపరేషన్ పేరిట పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అర్హత లేకున్నా క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సెలైన్లు, ఇంజక్షన్లు, మందులు ఇస్తున్నట్లు గుర్తించినట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. పారామెడికల్ కోర్సు చేసిన ఓ మహిళ అనుమతులు లేకుండా నాలుగేళ్లుగా క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన 11 మంది నకిలీ వైద్యులను అదుపులోకి తీసుకుని మందులను స్వాధీనం చేసుకున్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్క నాటాలి: కలెక్టర్

భువనగిరి,ఆగస్టు 25 ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ ఏపూరి భాస్కరరావు పేర్కొన్నారు. భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ పంచాయితిలో వనమహోత్సవము కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని వన మహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. డీఆర్డీడీవో నాగిరెడ్డి, డీయఫ్‌వో సుధాకర్ రెడ్డి, సీఈవో జడ్పీ శోభారాణి, డీపీవో శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచి ర్యాకల సంతోష తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో అనేక లాభాలు

### జిల్లా ఉద్యాన అధికారి రాజ్ కుమార్



మహబూబ్‌నగర్,ఆగస్టు 25 :రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని జిల్లా ఉద్యాన అధికారి రాజ్ కుమార్ సూచించారు. మంగళవారం ధరూర్ మండలం మన్నపురం శివారులో ఆయిల్ పామ్ పంటసాగు చేస్తున్న రైతు జే. వెంకటేశ్వర రెడ్డి పొలంలో మొక్కలు నాటారు. ప్రభుత్వం రాయితీలతో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సహిస్తున్నదని ఆయన సూచించారు.
కార్యక్రమంలో డివిజన్ అధికారి కరుణ, మండల ఉద్యాన అధికారి శైలజా రెడ్డి, రైతు మన్నపురం యువరాజు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.


# ఇరాన్‌తో ఆట చివరికి వచ్చింది

### యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ కీలక ప్రకటన

వాషింగ్టన్,ఆగస్ట్24:ఇరాన్‌ను ఒంటరిచేయడమే లక్ష్యంగా ఆ దేశంపై ఆర్థిక యుద్ధానికి సిద్ధమైంది అమెరికా. టెహ్రాన్‌కు సాయం చేసే దేశాలపై కఠిన ఆంక్షలు విధించనుంది. ఈ పరిణామాల వేళ అగ్రరాజ్య ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌తో ఆట చివరికొచ్చిందని, ఇక ఆ దేశానికి ఆర్థిక వినాశనమేనని వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఇరాన్ సైనిక సామర్థ్యాలపై మేం గట్టి దెబ్బకొట్టాం. ఆ దేశ సైనిక ఫ్యాక్టరీలను 100శాతం ధ్వంసం చేశాం. అణు కార్యక్రమాన్ని సమాధి చేశాం. ఇక ఆట చివరికొచ్చింది. ఏ శత్రువుపైనా ఇప్పటివరకు చేపట్టని అతిపెద్ద ఆర్థిక యుద్ధాన్ని ప్రారంభించబోతున్నాం. భద్రతా హామీల ముసుగులో ఇన్నాళ్లూ ఇరాన్ బెదిరింపులు చేస్తూ మనుగడ సాగించింది. అమెరికా తమనేమీ చేయలేదని భావించింది. కానీ, ఇప్పుడు ట్రంప్. హయాంలో ఆ శకం ముగిసింది. టెహ్రాన్‌ను ఒంటరి చేసేవరకు.. ఆ నిరంకుశ పాలనను నిలబెడుతున్న ప్రతి ఆర్థిక జీవనాధారాన్ని తెంచడమే మా లక్ష్యం అని స్కాట్ బెసెంట్ రాసుకొచ్చారు. ఇరాన్‌కు ఆర్థికంగా సహకారం అందిస్తోన్న దేశాలు తీవ్ర పర్యవసనాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇటీవల ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఆ దేశంతో వాణిజ్య సంబంధాలు కొనసాగించే ప్రతి సంస్థ, ఏజెన్సీని తాము లక్ష్యంగా చేసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ ఆర్థిక యుద్ధం సోమవారం నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే స్కాట్ బెసెంట్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## ఛాంపియన్ షిప్ వేడుకల్లో అపశృతి

### హోంమత్రి అనితకు డ్రోన్ తాకి స్వల్ప గాయం



తిరువతి,ఆగస్ట్24:అమరావతి ఛాంపియన్‌షిప్ ప్రారంభ వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. . బ్యాటరీ ఛార్జింగ్ తగ్గిపోవడంతో డ్రోన్ కిందపడిపోయింది. హోంమంత్రి వంగలపూడి అనితపై డ్రోన్ కూలింది. దీంతో మంత్రి కుడి చెయ్యిపై స్వల్ప గాయమైంది. వెంటనే అప్రమత్తమైన వైద్య సిబ్బంది.. అనితకు చికిత్స అందజేశారు. ఒక్కసారిగా డ్రోన్ కూలడంతో కొద్దిసేపు అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది.

## యువతే దేశ భవిష్యత్‌కు కీలకం

### 20వేల మంది యువతతో మాటామంతీ: కోటంరెడ్డి



నెల్లూరు,ఆగస్ట్24స్వామి వివేకానంద, శ్రీశ్రీ చెప్పినట్టు యువత పాత్రే దేశానికి కీలకమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నేడు యువత.. దేశ భవిష్యత్తు కోసం ఆలోచిస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులన్న తేడా లేకుండా యువత రాజకీయ నాయకులను ప్రశ్నిస్తోందని.. ఇది మంచి నిర్ణయమని.. దీన్ని తాను కూడా స్వాగతిస్తున్నట్లు చెప్పారు. 20 వేల మంది జెన్‌జీ యువతతో 55 రోజుల పాటు 51 చోట్ల మాటామంతి నిర్వహిస్తున్నామని తెలిపారు. మంగళవారం ఉదయం నుంచే ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ప్రధాని మోదీ, ఏపీ ముఖ్యమంత్రి.. దేశ, రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలపై చర్చ నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మంత్రి నారా లోకేశ్ ఎన్నో వ్యయప్రయాసలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిపై చర్చ ఉంటుందన్నారు. యువత ఉద్యోగాలకు సంబంధించి ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. సీఎం చంద్రబాబు ముందు చూపుతో తీసుకొచ్చిన కంప్యూటర్ వలనే ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు.

## శ్రీశైలం వడ్డెర సత్రంలో దారుణం

- ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్య
- నెలరోజులుగా సత్రంలోనే ఉండడంపై అనుమానాలు
- దర్యాప్తు చేపట్టిన స్థానిక పోలీసులు

నంద్యాల,ఆగస్టు 25శ్రీశైలంలో విషాద ఘటన చోటు చేసుకుంది. శ్రీశైలం వడ్డెర అన్నదాన సత్రంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. గత 3 రోజులుగా రూమ్ నుంచి బయటకు రాకపోవడంతో పాటు దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన సత్రం నిర్వాహకులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని తలుపులు తెరచి చూడగా బాత్రూమ్‌లో ముగ్గురు మహిళలు, ఫ్యాన్‌కు ఇద్దరు పురుషులు ఉరివేసుకొని కనిపించారు. మృతులు సుధాకర్(36), గోగుల ఆదిలక్ష్మి(50), మల్లేశ్వరి(45), శ్రీదేవి(33), మణికంఠ(15)గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు. శ్రీశైలం వడ్డెర సత్రంలో సంఘటనా స్థలాన్ని ఆలయ ఈవో శ్రీనివాసరావు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు, ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ పరిశీలించారు. సుధాకర్ కుటుంబ సభ్యులు.. గత నెల 28వ తేదీన శ్రీశైలం వడ్డెర సత్రం రూమ్ నెంబర్ 11లో రూ. 800 చెల్లించి అద్దెకు తీసుకున్నారు. రెండు రోజుల తర్వాత ఖాళీ చేయాలని సత్రం నిర్వాహకులు చెప్పినప్పటికీ.. అనారోగ్యంతో వచ్చామని, మరికొద్ది రోజులు ఉండి పూజలు చేయించుకుంటామని సుధాకర్ చెప్పినట్లు సమాచారం. రోజుకు 800 రూపాయలు చెల్లిస్తూ వ్డడెర సత్రంలోనే సుధాకర్ కుటుంబ సభ్యులు ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు.
మృతులు సత్యసాయి జిల్లా బత్తలపల్లి గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. ఐదుగురి మృతదేహాలను కిందకు దించిన శ్రీశైలం పోలీసులు.. శవ పరీక్షల కోసం సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వడ్డెర సత్రం యాజమాన్యం.. యాత్రికులకు నెల రోజులపాటు రూమును ఎందుకు అద్దెకు ఇచ్చారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతిచెందిన వ్యక్తులు శ్రీశైలంలో నెల రోజులపాటు ఎందుకు ఉన్నారనే కోణంలోనూ విచారణ చేపట్టారు.